రైల్లో గుండెపోటుతో ఒకరి మృతి

మారేడ్‌పల్లి, మే 20: జనరల్ బోగీలో గుండె పోటుతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం, ఏపీ లోని శ్రీకాకు ళం జిల్లాకు చెందిన జగన్ రావు (45) సోమవారం నగ రంలోని ఎల్లంపేటలో ఉంటున్న తన అల్లుడి ఇంటికి గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు, జనరల్ బోగీలో వస్తున్నారు. ఈ సందర్భంలో జగన్‌రావుకు రైల్లో గుండెపోటు రావడంతో మృతి చెందాడు. రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న తరువాత రైల్వే పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమ్తితం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తర లించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

25న సైకాలజిస్టులకు ఒకరోజు శిక్షణ

చిక్కడపల్లి, మే 20 : సైకాలజి స్టుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించేం దుకు సైకియాట్రిస్ట్ డాక్టర్ రవ్వ హరి కుమార్‌తో 25న జాతీయ స్థాయి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రొగ్రె సివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్, డాక్టర్ వీజే క్వాన్లిన్ తెలిపారు. సోమవారం అశో క్‌నగర్‌లో డాక్టర్ హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్‌లో వారు వివరాలు వెల్లడించారు. అశో క్‌నగర్‌లోని పర్సనాలిటీ కేర్‌లో ఆందో ళన నివారణ మార్గాలపై శిక్షణ నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. సైకాలజి స్టులు, సైకాలజీ విద్యార్థులు పాల్గొన వచ్చునన్నారు. వివరాలకు 9390044031 నంబర్‌లో సంప్ర దించాలన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, మే 20 : ఆజామా బాద్ డివిజన్ 11కేవీ వైఎంసీఎ, బసంత్ కాలనీ, ఫీవర్ ఆసుపత్రి, నల్ల కుంట ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా మంగళ వారం విద్యుత్ సరఫరా నిలిపివేయ నున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం. విజయభాస్కర్ ఒక ప్రక టనలో తెలిపారు.

టెట్ పరీక్షలు ప్రారంభం

ఉపాధ్యాయ అర్హత పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా సికింద్రాబాద్ నియోజవర్గంలోని ఓ పరీక్షా కేంద్రంలోకి విద్యార్థుల హాల్ టికెట్లను చూసి లోనికి పంపిస్తున్న ఉపాధ్యాయుడు.

‘హత్య చేసిన నిందితులను శిక్షించాలి’

ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 20: ఏఐఎ స్ఎఫ్ రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షుడు గగన్ దీప్ సింగ్‌ను హత్య చేసిన నిందితులను కఠి నంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్య దర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఉస్మా నియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవర ణలో గగన్ దీప్ సింగ్‌కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో నివాళులర్పించారు. అనంతరం, ఈ హత్యను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లా డుతూ.. ఈ నెల 1న గగన్‌దీప్ సింగ్‌పై హత్యాయత్నం జరిగిందని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 15న మరణించారని చెప్పారు. దాడి జరిగి 20 రోజులు గడు స్తున్నా నిందితులను పోలీసులు ఎందుకు పట్టుకోలేకపోయారని ప్రశ్నించారు. ఈ ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపిం చాలని రాజస్థాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు గ్యార నరేశ్, క్రాంతి, రహమాన్, నెల్లి సత్య, ఎండీ అన్వర్, వంశీ, హరీశ్, వినోద్ తదిత రులు పాల్గొన్నారు.

భోలక్‌పూర్‌లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

బన్సీలాల్‌పేట్, మే 20: భోలక్‌పుర్‌లోని ఎవర్‌గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్యూ నిటీ హాలులో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జనరల్ చెకప్ కామి నేని దవాఖాన, నేత్ర సమస్యలను విన్ విజన్ దవాఖాన, దంత సమస్యలకు విజిల్ డెంటల్ దవాఖాన వైద్యులు ప్రజలను పరి క్షించి, ఆరోగ్య సలహాలు, మందులు అంద జేశారు. సుమారు 80 మంది పేద ప్రజలు ఈ శిబిరానికి హాజరయ్యారని నిర్వాహ కులు శ్రీహరి తెలిపారు.

ఈ శిబిరంలో డాక్టర్ భరద్వాజ్, డాక్టర్ లిఖిత, అప్సా డైరెక్టర్ ప్రవీణ్ హజారి, అప్సా టెక్ మహీంద్రా ఫౌండేషన్ స్మార్ట్ శిక్షణా కేంద్రం మేనేజర్ షేక్ మౌలా, ప్రకాశ్, విజయ్ ప్రతాప్ పాల్గొన్నారు.

ఓయూలో స్విమ్మింగ్ పూల్ ప్రారంభం

స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, మే 20: ఉస్మా నియా యూనివర్సిటీలో ప్రతి వేసవిలో నడి పించే స్విమ్మింగ్ పూల్‌ను ఓయూ అధికా రులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కరోనా అనంతర పరిస్థితుల్లో మూడేళ్ల పాటు విరామం ఇచ్చినట్లు చెప్పారు. గతే డాది స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించినప్ప టికీ, ఈ ఏడాది ప్రారంభంలో జాప్యం జరి గిందని చెప్పారు. ఈ పూల్‌లో విపరీతమైన రద్దీ ఉంటుందని, అందుకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకున్నామని వివరిం చారు. పూల్‌కు వచ్చేందుకు ఆసక్తి ఉన్న వారు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

కార్యక్రమంలో ఓయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్, ఫిజి కల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫె సర్ వి.సత్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు.

వెనుకబడిన కులాల అభివృద్ధికి

చర్యలు తీసుకోవాలి

హిమాయత్‌నగర్, మే 20: వెనుకబడిన కులాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మే కపోతుల నరేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం హిమాయత్ నగర్‌లోని సంఘం కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని బీసీలు సామాజిక, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో ఎది గేందుకు ప్రభుత్వం ఇ చ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో తీరని అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దేశంలో బీసీ కులాల లెక్క తేలాలని డిమాండ్ చేశారు. పెరిగిన జనా భాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచాలని కోరారు.

ఎండల్లో .. వానకాలం హాయ్ హాయ్ అంటూ.. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరమంతా చల్లబడ్డది. దీంతో నగరవాసులంతా ఎండ వేడిమి నుంచి ఊపిరి పీల్చుకున్నారు. దానిలో భాగంగా ఇందిరాపార్కులో ఉన్న కొలనులో కొందరు బోటింగ్ చేస్తుండగా..మరికొందరు సెల్ఫీలు దిగుతూ ఉల్లాసంగా గడుపుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కో ఆర్డినేటర్‌గా డాక్టర్ ‘వట్టికూటి’

ఉస్మానియా యూనివర్సిటీ, మే 20: త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంద ర్భంగా రామారావు గౌడ్ మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుం డా నెరవేరుస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞ తలు తెలిపారు.

అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

బాగ్‌అంబర్‌పేటలో మట్టికుప్పలను తొలగింపజేస్తున్న కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి

అంబర్‌పేట, మే 20 : అకాల వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రెండు రోజులుగా కురు స్తున్న వర్షాలకు డివిజన్ లోని పలు ప్రాంతాల్లో పేరుకుపోయిన మట్టికు ప్పలను సోమవారం జీహెచ్ఎంసీ సిబ్బందితో తొలగింపజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభి వృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, సంజీవ్, గోవింద్, అర్జున్, శ్రీకాంత్, హరినా థ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా జిమ్నాస్టిక్స్ పోటీలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: జీహెచ్ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా జిమ్నాస్టిక్స్ పోటీలు హోరాహోరీగా సాగాయి. అమీర్‌పేటలోని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీల్లో యువ జిమ్నాస్ట్‌లు అద్భుత ప్రదర్శన కన బరిచారు. బాలికల అండర్-10 తుది పోరులో జైనా పసిడి పతకంతో మెరు వగా, తవిషా, మెహ్రీన్ వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. మిగతా విభాగాల్లో సాన్వి జైన్, నందు, యువన, భవిక్, సోనాక్షి, మనన్ అగ ర్వాల్, మనాల్ మక్సూర్, ధృవ్, నియా వర్మ, శివన్ పతక విజేతలుగా నిలిచారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

కాచిగూడ,మే 20: గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కా నిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన వివ రాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(30)సోమవారం యాకత్‌పుర రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తుతెలియని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. సమాచారం అందుకున్న పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలిం చారు. మృతుడు ఆకుపచ్చ రంగు చొక్కా, గోధుమ రంగు ప్యాంట్ ధరించి, 5.5 అడుగుల ఎత్తు ఉన్నట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు 8712568495 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

అలరించిన సినీ

సంగీత విభావరి

అచ్యుతను సత్కరిస్తున్న గాయకుడు సీహెచ్ త్రినాథరావు

ముషీరాబాద్, మే 20: జీపీ ఆర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగ రాయగాన సభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురినీ విశే షంగా అలరించింది. సంస్థ నిర్వాహ కులు నాగేందర్‌రావు, జి.శ్రీనివాస రావు నిర్వహణలో పలువురు గాయ నీగాయకులు ఆలపించిన మధుర గీతాలు రంజింప చేశాయి.

ప్రముఖ గాయకుడు సీహెచ్ త్రినాథ రావు ముఖ్య అతిథిగా పాల్గొని గాయని అచ్యుతను ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో రజని, అనిత, శైలజ, గంటి రామకృష్ణ, సుబ్బిరెడ్డి, వెంకటేశ్వరరావు, కష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

లెక్కల్లో.. తలమునకలు

- పోలింగ్ బూత్‌ల వారీగా పోలైన ఓట్లపై అభ్యర్థుల విశ్లేషణ

- ఓటరు నాడి పట్టుకునేందుకు నానా తంటాలు
- గెలుపుపై అభ్యర్థుల అంచనాలు.. ఎవరి ధీమాలో వారే...

ఇటీవల జరిగిన లోక్‌సభ, అసెంబ్లీ ఉప ఎన్నికలలో భాగంగా ఓటరు నాడి పట్టుకోవడానికి పోటీ చేసిన అభ్య ర్థులు నానా తంటాలు పడుతున్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిశాక, నియోజకవర్గంలో నమోదైన పోలింగ్ వివరాలు స్పష్టమయ్యాయి. దీంతో విజయావకాశాలపై ప్రధాన పార్టీల అభ్యర్థులు అంచనాలు వేస్తూ తలమునకలయ్యారు. ఫలితాల వెల్లడికి ఇంకా 15 రోజుల వ్యవధి ఉండటంతో.. గెలుపు ఎవరి సొంతమవుతుందనే దానిపై విశ్లేషణలు జోరందుకున్నాయి. వీటన్నింటితో పాటు నియోజకవర్గంలో నగదు పంపకాలు భారీగా జరిగాయి. ఆ ప్రభావం ఎంత వరకు ఉంటుందనే దానిపై అంచనాలు వేస్తున్నారు.

– కంటోన్మెంట్, మే 20

బూత్‌ల వారీగా వివరాలు...

అభ్యర్థులు బూత్‌ల వారీగా పోలైన ఓట్ల వివరాల్ని తెప్పిం చుకుని విశ్లేషించుకుంటున్నారు. ఈ అంశాలపై అనుభవం ఉన్న వారిని పిలిపించుకుని.. నాలుగు రోజులుగా తీరిక లేకుండా కనిపించారు. పోటీ అనుకూలంగా జరిగిన వార్డు లను పక్కనపెట్టి, తీవ్ర పోటీ నెలకొన్న వాటి లెక్కలు తేల్చడం వారికి మరింత కష్టంగా మారింది. ఆయా ప్రాంతాల్లో పోలింగ్ ఏ విధంగా జరిగింది? అక్కడ పంప కాలు ఎంత జరిగాయి? వాటిలో తమకు ఎన్ని ఓట్లు వచ్చుంటాయి? ప్రత్యర్థులకు ఎన్ని ఓట్లు పడ్డాయనే దానిపై లెక్కలు వేసుకుంటున్నారు.

మెజార్టీయా....? స్వల్ప ఆధిక్యమా?

మూడు శాతానికి పైగా ఓటింగ్ పెరగడంతో.. అది ఎవరికి లాభం అన్నదానిపైనా జోరుగా చర్చ సాగుతోంది. మెజార్టీ వస్తుందని కొందరు, తక్కువ ఆధిక్యంతో అయినా గెలుస్తా మన్న ధీమాలో మరికొందరు అభ్యర్థులున్నారు. గత సార్వ త్రిక ఎన్నికల్లో కంటే ఎక్కువ మెజార్టీ వస్తుందని ఒకరు భావి స్తుండగా, ఈసారి లెక్క సరి చేసి మరీ రికార్డు మెజార్టీ సాధి స్తామని అధికార పార్టీకి చెందిన వారు లెక్కలేసుకోవడం గమ నార్హం. ఎవరెన్ని లెక్కలు వేసినా.., ఓటు ఇచ్చిన లెక్క తుది నిర్ణయం. అది వెలువడే వరకు వేచి చూడక తప్పని పరిస్థితి.

ఎవరికి వారే.. గెలుపుపై ధీమా

కౌంటింగ్‌కు ఇంకా పక్షం రోజులు ఉండటంతో అభ్యర్థులు ఇప్పటికే ఓ లెక్కకు వచ్చినట్లు తెలుస్తోంది. కంటోన్మెంట్‌లోని ఎనిమిది వార్డులు, ఓ డివిజన్ ఉండగా, 232 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. నాలుగైదు రోజులుగా ప్రధాన పార్టీల అభ్యర్థులు బూత్‌ల వారీగా పోలైన ఓట్లను, అందులో తమకు పడిన ఓట్లను బేరీజు వేసుకుంటూ బిజీ అయిపోయారు. లెక్క లన్నీ సరి చూసుకున్నా తమదంటే, తమదే గెలుపు అంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. వచ్చే నెల 4వ తేదీన జరగనున్న కౌంటింగ్ వరకు నియోజకవర్గ ప్రజలు వేచి చూస్తున్నా, అభ్యర్థులు మాత్రం గెలుపు పక్కాగా తమదే నంటూ ధీమా వ్యక్తం చేస్తుండటం విశేషం. చూడాలి మరి ప్రజా తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుందో! చట్ట సభలకు ఎవరిని పంపుతారో వచ్చే నెల 4 మధ్యాహ్నం వరకు వేచిచూ డాల్సిందే.

కంటోన్మెంట్ ఉప ఎన్నికలో ఓటర్ చైతన్యం..

కంటోన్మెంట్ ఉప ఎన్నికలో ఈసారి ఓటరు చైతన్యం స్పష్టంగా కనిపించింది. గతంలో కంటే ఎక్కువగా మూడు శాతానికి పైగా ఓటింగ్ పెరగడంతో ఫలితంపై ఉత్కంఠ నెల కొంది. యువత పెద్ద ఎత్తున ఓటేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. గంటల తరబడి నిల్చొని, ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహిళలు అధికంగా ఓట్లు వేశారు. దీంతో రెండు ప్రధాన పార్టీలు ఉత్కంఠగా ఉన్నాయి. మెజా రిటీ యువత, మహిళలు ఎటువైపు తీర్పు ఇచ్చారన్న విష యంపై ప్రధానంగా చర్చ నడుస్తోంది.

సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ రద్దు

చిక్కడపల్లి, మే 20 : సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీని రద్దు చేశారు. తర్వలోనే నూతన కమిటీని ఎన్నుకోనున్నట్లు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ అన్నారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ చైర్మన్ ధారావత్ ప్రేమ్‌చంద్, రాష్ట్ర ఇన్‌చార్జి మాలోతు సైదానాయక్, రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్, రౌతు సంఘం అధ్యక్షుడు బానోతు కిషన్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురామ్ రాథోడ్, గ్రేటర్ అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, వెంకన్న, లకావత్ భాస్కర్, రేఖ్యానాయక్, పరశురామ్‌నాయక్, బాలూనాయక్ మోతీలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భూక్య సంజీవ్‌నాయక్

చలివేంద్రం.. మూణ్ణాళ్ల మురిపెం

సిబ్బంది నిర్లక్ష్యంతో ఆగిపోయిన నీటి సరఫరా

బంజారాహిల్స్, మే 20: వేసవిలో బాటసారులకు చల్లని నీరు ఉచితంగా అందించేందుకు జలమండలి ఆధ్వ ర్యంలో బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి సమీపంలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నెలరోజుల క్రితం జలమండలి ఉన్నతాధి కారులు అట్టహాసంగా ప్రారంభించారు. జలమండలికి చెందిన ట్యాంకర్ల ద్వారా ఇక్కడ ఏర్పాటు చేసిన షెడ్డుపై ఏర్పాటు చేసిన ట్యాంకర్‌లో నీటిని నింపి వాటర్ కూలర్ ద్వారా ఉచితంగా చల్లటినీరు అందిస్తున్నారు. సుమారు 20రోజుల పాటు సక్రమంగానే బాటసారుల దాహార్తిని తీర్చిన ఈ కేంద్రం ఇప్పుడు సిబ్బంది నిర్లక్ష్యంతో పనిచే యడం మానేసింది. వారం నుంచి నీటి సరఫరా లేదని, ట్యాంకర్‌లో నీళ్లు పోయకపోవడంతో నీటి కోసం వచ్చిన తమకు నిరాశ ఎదురవుతోందని స్థానికులు పేర్కొన్నారు. జలమండలి అధికారులు తక్షణమే స్పందించి చల్లని నీటి కేంద్రాన్ని సరిగా పనిచేసేలా చూడాలని స్థానికులు కోరు తున్నారు.

బసవతారకం క్యాన్సర్ దవాఖాన చౌరస్తాలో పనిచేయని జలమండలి చలివేంద్రం

వరదముంపు నివారణకు చర్యలు: ఎమ్మెల్యే

మల్కాజిగిరి, మే 20: వరదముంపు నివారణకు చర్యలు తీసుకుం టామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయి న్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ పిర్జీన గర్, కల్యాన్‌నగర్, సిఫిల్‌కాలనీలో బాక్స్ డ్రైన్‌లను నిర్మించి వరద ముప్పు నుంచి కాపాడాలని కోరుతూ ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడు తూ బాక్స్ డ్రైన్‌లు నిర్మించడం వల్ల వరదముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించవచ్చన్నారు. కోడ్ ఉండడవల్ల నిర్మాణపనులకు ఆటంకం కలిగిందని అన్నారు.